క్లుప్తంగా

నిరుపయోగం.. జల్లెడ యంత్రం



పొదల చాటున ఉన్న జల్లెడ యంత్రం

శివ్వంపేట(నర్సాపూర్): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండాల్సిన జల్లెడ యంత్రం పొదల చాటున ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ నిరుపయోగంగా పడిఉంది. పీఏసీఎస్ ఆధ్వర్యంలో సమకూర్చిన చేసిన జల్లెడ యంత్రం మల్లుపల్లి వద్ద పాడైపోతోంది. ఈ విషయాన్ని పీఏసీఎస్ సీఈఓ మధు దృష్టికి తీసుకెళ్లగా ఆ జల్లెడ యంత్రాన్ని కొనుగోలు కేంద్రానికి తరలిస్తామని చెప్పారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన


నిజాంపేటలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి గోవింద్

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి గోవింద్ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో వంట గదిని, మధ్యాహ్న భోజనం పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గోవింద్ వెంట ఎంపీడీఓ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి


బహుమతులు అందచేస్తున్న హెచ్‌ఓడీలు

నర్సాపూర్ : మొబైల్ వినియోగం తగ్గించి పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని స్థానిక వైపర్ కాలేజీ హెచ్‌ఓడీ వనిత విద్యార్థులకు హితవు పలికారు. గురువారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాలేజీలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొబైల్‌ను అనవసరంగా వాడొద్దన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఓడీలు సౌజన్య, లైబ్రేరియన్ రజిని, తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని కాపాడాలి

అఘోరి మాత శివానీ


దుర్గమ్మ సేవలో అఘోరి శివాని

పాపన్నపేట(మెదక్): సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అఘోరి మాత శివానీ అన్నారు. గురువారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హిందువులు అంతా ధర్మ పరిరక్షణ కోసం పాటు పడాలని కోరారు.కొంత మంది ద్రోహులు ఆలయాల్లోని దేవతా మూర్తుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని వాపోయారు. అలాగే ఏడుపాయల దుర్గమ్మను మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు సోములు, ఇతర నాయకులు ఉన్నారు.

అధికారుల అదుపులో టిప్పర్, జేసీబీలు

సాక్షి ఎఫెక్ట్..

నర్సాపూర్: ప్రభుత్వ భూమితో పాటు చెరువు శిఖం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ, టిప్పర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సాక్షిలో వచ్చిన ×యథేచ్ఛగా ఎర్రమట్టి రవాణా॰ కథనానికి తహసీల్దార్ శ్రీనివాస్ స్పందించారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హన్మంతాపూర్ పెద్ద చెరువు శిఖం నుంచి మట్టి తరలించినందుకు గాను జేసీబీ, టిప్పర్‌లను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించామని తెలిపారు. కాగా ఉన్నతాధికారుల సూచనల మేరకు వాటి యజమానులకు జరిమానా విధిస్తామని శ్రీనివాస్ వివరించారు.


చందాపూర్ ప్రాథమిక పాఠశాలలో..


కొల్చారం(నర్సాపూర్): ట్రోఫీ అందుకుంటున్న విద్యార్థులు



మెదక్ మున్సిపాలిటీ: సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో..

ఘనంగా బాలల దినోత్సవం

భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. గురువారం పలు పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. పిల్లలకు చాచా నెహ్రూ గురించి వివరించారు.



నర్సాపూర్ : మైనార్టీ పాఠశాల, కాలేజీలో..


కౌడిపల్లి : పిల్లలకు బ్యాగుల పంపిణీ


కొత్తపేటలో ...


శివ్వంపేట అంగన్‌వాడీలో..


చిలప్‌చెడ్ అంగన్‌వాడీ కేంద్రంలో..



మెదక్‌జోన్: మెదక్ పట్టణంలో..


మనోహరాబాద్: కాళ్లకల్ పాఠశాలలో..


రామాయంపేట: మంజీర విద్యాలయంలో..


తూప్రాన్: ప్రభుత్వ పాఠశాలలో..


పాపన్నపేటలో..

విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ


బ్యాగులు అందించిన ఫౌండేషన్ సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చందాపూర్, ఖాజాపూర్ తండా ప్రాథమిక పాఠశాల చిన్నారులకు ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. గురువారం సానీక్ష ఫౌండేషన్, అహిలంయా, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, స్వెట్టర్లు, స్నాక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో సానీక్ష ఫౌండేషన్ చైర్మన్ శివ, భాస్కర్, యూత్ కో– ఆర్డినేటర్ స్వాతి, వెంకటేశ్, రాజ్ కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బంది నిరసన


నిరసన తెలుపుతున్న కమిషనర్, సిబ్బంది

రామాయంపేట(మెదక్): వికారాబాద్ కలెక్టర్‌పై దాడిని ఖండిస్తూ గురువారం స్థానిక మున్సిపల్ అధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మునిసిపల్ కమిషనర్ దేవేందర్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి


చిన్నశంకరంపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మన్నన్


వెంకట్రావుపేట కొనుగోలు కేంద్రంలో తేమశాతం పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

● తహసీల్దార్ మన్నన్

చిన్నశంకరంపేట(మెదక్): ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చిన్నశంకరంపేట తహసీల్దార్ మన్నన్ పేర్కొన్నారు. చిన్నశంకరంపేట, మిర్జాపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంటా వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని చెప్పారు. ఆయన వెంట ఆర్‌ఐ రాజు ఉన్నారు.

జాప్యాన్ని నిరసిస్తూ రైతుల ధర్నా

పాపన్నపేట(మెదక్): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ మండల పరిధిలోని నార్సింగి శివారులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు మెదక్ బొడ్మట్‌పల్లి –రోడ్డుపై గురువారం రైతులు ధర్నాకు దిగారు. లారీలు సకాలంలో రావడం లేదని, ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని, వర్షం పడితే తమ పరిస్థితి ఏంటని రైతులు ప్రశ్నించారు. వెంటనే తమ ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. దీంతో వాహనాలు ఆగిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ ఘటనా స్థలికి వచ్చి, రైతులతో మాట్లాడి వారి సమస్యలు తీరుస్తామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు.

రైతులకు ఇబ్బందులు రావొద్దు

శివ్వంపేట(నర్సాపూర్): కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని మండల ప్రత్యేక అధికారి అన్నారు. మండల పరిధి చెన్నాపూర్, చిన్నగొట్టిముక్ల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం ధాన్యం సేకరించి రైస్‌మిల్లులకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు ఉన్నారు.

రైతులకు ఇబ్బంది పెట్టొద్దు

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డీఆర్‌డీఓ శ్రీనివాసరావు అన్నారు. గురువారం కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట గేట్ వద్ద గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. తేమశాతం పరిశీలించి రికార్డు బుక్‌ను చూశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు తూకం వేసిన ధాన్యం ట్యాబ్‌లో ఎంట్రీ చేసి రైస్‌మిల్లుకు తరలించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం సంగమేశ్వర్, సీసీ నాగరాజు, రమేష్, నిర్వాహకులు సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


కౌడిపల్లి ఎస్టీ గురుకుల పాఠశాలలో మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఫణికుమార్ అధ్యక్షతన జరిగిన మావేశంలో ఏఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్, ఆల్కహాల్, నికోటిన్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. చదువుతోనే భవిష్యత్తు బాగుంటుందని శ్రద్ధగా చదివి అభివృద్ధిలోనికి రావాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫణికుమార్, వైస్‌ప్రిన్సిపాల్స్ నరసింహా, భవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల వారోత్సవాలు

నర్సాపూర్ : సహకార సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రాజుయాదవ్ తెలిపారు. గురువారం సంఘం ఎదుట సహకార జెండాను ఎగురవేశారు. వారం రోజుల పాటు ఉత్సవాలు చేపడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు రాజిరెడ్డి, కృపాచారి, తదితరులు పాల్గొన్నారు.

షీ టీంపై విద్యార్థులకు అవగాహన

చేగుంట(తూప్రాన్): షీ టీం గురించి చేగుంట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం కానిస్టేబుల్ స్వరూప మాట్లాడుతూ.. బాలికలను పాఠశాలలతోపాటు బయట ప్రదేశాల్లో ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. విద్యార్థి దశలో కేవలం చదువుపైనే శ్రద్ధను చూపాలని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మైనర్ల డ్రైవింగ్‌తో జరిగే అనర్థాలు వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ నీరజ, భరోసా సభ్యులు సౌందర్య, లావణ్య ఉపాధ్యాయులు రాజేశ్వర్, రాధ, శారద, రమ, లక్ష్మణ్, సురేందర్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారులు విద్యుత్ మీటర్ల తనిఖీ

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండల కేంద్రంలో గురువారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు గృహ విద్యుత్ మీటర్లను తనిఖీ చేశారు. ఇంటింటికీ తిరిగి మీటర్లు సక్రమంగా ఉన్నాయా లేదో పరిశీలించి వాటికి సీల్ వేశారు. అదే విధంగా నార్సింగి మండల కేంద్రంలోనూ విజిలెన్స్ అధికారులు విద్యుత్ మీటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఈ స్వామి మాట్లాడుతూ...ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందని, విద్యుత్ వినియోగం సక్రమంగా ఉండాలనే ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ పథకం అందని వినియోగదారులు మండల పరిషత్ కార్యాలయంలో తమ పేర్లను సరి చూసుకోవాలని కోరారు.

సర్వేలో తప్పులు లేకుండా చూడండి

● ఎంపీడీఓ శ్రీనివాస్


కౌడిపల్లి: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్)/శివ్వంపేట(నర్సాపూర్): తప్పులు లేకుండా సర్వే పూర్తిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని నాగ్సానిపల్లిలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వేను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు తప్పులు లేకుండా అన్ని వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలను ఎన్యుమరేటర్లు ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఏపీఓ పుణ్యదాస్, సూపర్‌వైజర్ బలరాం, హరినారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా శివ్వంపేటలో నిర్వహిస్తున్న సర్వేను పలువురు అధికారులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బందికి ప్రజలు పూర్తి సమాచారం ఇవ్వాలని ఎంపీఓ తిరుపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి సూచించారు.

అలంకారప్రాయంగా డంప్‌యార్డులు


సీతారాంపూర్‌లో డంప్‌యార్డు

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో డంప్‌యార్డులు అలంకార ప్రాయంగా మారాయి. ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.2.50 లక్షలు కేటాయించి ప్రతీ గ్రామ పంచాయతీలో డంప్‌యార్డ్‌ను నిర్మించారు. గ్రామంలో సేకరించిన తడి పొడి చెత్తను తరలించి వేరు చేసి తడి చెత్తను వర్మి కంపోస్ట్ బ్లాక్‌లో వేసి ఎరువుగా తయారు చేయాలి, తయారైన ఎరువును ప్రభుత్వ నర్సరీలకు తరలించి చెట్లకు వాడాలి. పొడి చెత్త (ప్లాస్టిక్)ను మరో బ్లాక్‌లో వేసి కొంత జమ చేసిన అనంతరం విక్రయించి ఆ డబ్బులను గ్రామ పంచాయతీల ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. గత ప్రభుత్వ ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కొన్ని నెలలపాటు సాఫీగా జరిగినా ప్రస్తుతం ఏ ఒక్క గ్రామంలో తడి పొడి చెత్త వేరు చేయడం, వర్మీ కంపోస్ట్ ఎరువు, ప్లాస్టిక్ విక్రయం ఎక్కడా జరగడం లేదు. ఈ విషయమై ఎంపీఓ వైద్య శ్రీనివాస్ వివరణ కోరగా పారిశుద్ధ్య కార్మికుల కొరత కారణంగా కొంత జాప్యం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి డంప్ యార్డ్‌లను తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి ఇంటిని సర్వే చేయాలి


సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్


సర్వే ఫాంలను పరిశీలిస్తున్న డీపీఓ యాదయ్య

మనోహరాబాద్(తూప్రాన్): సమగ్ర కుటుంబ సర్వేను తప్పులు లేకుండా చేయాలని డీపీఓ యాదయ్య ఎన్యుమరేటర్లకు సూచించారు. గురువారం మండలంలోని లింగారెడ్డిపేట, పోతారం, పాలాట, మనోహరాబాద్, ముప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా సర్వే తీరును పరిశీలించారు. పాలాటలో ఆర్డీఓ జయచంద్రారెడ్డి సర్వేను పరిశీలించారు. వీరి వెంట ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, సిబ్బంది ఉన్నారు.

సర్వేను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

మెదక్ మున్సిపాలిటీ: సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. గురువారం మెదక్ పట్టణంలోని 20వ వార్డులో నిర్వహించిన సర్వేను మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పరిశీలించారు. ఆయన వెంట కౌన్సిలర్ నర్స లక్ష్మి ఉన్నారు. సర్వేను సంపూర్ణంగా తప్పులు లేకుండా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ భవాని, వార్డు ఆఫీసర్ సావిత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నేడు ఆదిలక్ష్మి ఆశ్రమం 6వ వార్షికోత్సవం**

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి బతుకమ్మతండా సమీపంలో శ్రీఆదిలక్ష్మి ఆశ్రమం 6వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆశ్రమ అర్చకుడు చరణ్‌గిరి మహారాజ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ముంగి దేవగిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఆరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

◆ **షుగర్ వ్యాధిని నియంత్రించవచ్చు**

రేగోడ్(మెదక్): సమయానికి మితంగా ఆహారం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, తద్వారా షుగర్ వ్యాధిని నియంత్రించవచ్చని లయన్స్ క్లబ్ చైర్మన్ మున్నూరు కిషన్ అన్నారు. మండల కేంద్రమైన రేగోడ్‌లో గురువారం డయాబెటిస్ డేను నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

◆ **ఘనంగా స్వయం పాలన దినోత్సవం**

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్‌గా జంగం తేజస్విని విధులు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నర్సింలు, లెక్చరర్లు సతీష్, శ్రీనివాస్, సంతోష్,శ్రీనివాస్, ప్రవీణ్, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ **క్రీడలతో మానసికోల్లాసం: ఎంపీ**



మెదక్‌జోన్: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన పీఎం డ్రైవ్ ఇన్ జోన్‌ను ప్రారంభించి మాట్లాడారు. చిన్నప్పటి నుంచి పిల్లలను తల్లి దండ్రులు పాఠశాలలకు ఏ విధంగా పంపుతారో అలాగే గ్రౌండ్‌కు సైతం పంపాలని సూచించారు. విద్యార్థులు క్లాస్ రూంకు మాత్రమే పరిమితం అవుతున్నారని వాపోయారు. పాఠశాలలకు అనుమతి తీసుకొని గ్రౌండ్ లేకుండా తరగతులు నడుపుతున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మెదక్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **3,750 కుటుంబాల సర్వే**

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలో 3,750 కుటుంబాల సమగ్ర సర్వే నిర్వహించినట్లు కల్హేర్ ఇన్‌చార్జి ఎంపీడీఓ సంగ్రామ్ తెలిపారు. ప్రతి ఇంటా పూర్తి వివరాలు అందజేసి సహకరించాలని కోరారు. శుక్రవారం యథావిధిగా సర్వే కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణాచారి, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

◆ **మధుమేహ దినోత్సవ ర్యాలీ**

జోగిపేట(అందోల్): జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ×లయన్స్ క్లబ్ ఆఫ్ జోగిపేట ।ఆధ్వర్యంలో గురువారం ఎస్‌ఆర్‌ఎం కళాశాల విద్యార్థులచే ర్యాలీని నిర్వహించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేడ్కర్ విగ్రహం, హనుమాన్ చౌరస్తా మీదుగా కొనసాగింది. నిత్య జీవితంలో మనిషి నడక, యోగాలను అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా జిల్లా కార్యదర్శిలు అనంతరెడ్డి, ఆకుల రాంబాబులు పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. లయన్స్ తరపున ప్రతి శనివారం ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉచిత మధుమేహ చికిత్స శిబిరాన్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అల్లే శ్రీకాంత్, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి జి. సంతోష్, జిల్లా కార్యదర్శి ఎస్. జగన్ మోహన్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **మందుబాబులకు జరిమానా**

సంగారెడ్డి క్రైమ్ : పట్టణంలో ట్రాఫిక్ ఎస్‌ఐ సుమన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద, పాత బస్టాండ్ ఆవరణలో తనిఖీలు నిర్వహించగా, ఐదు మంది వాహనదారులు మద్యం సేవించి పట్టుపడ్డారు. వారిని గురువారం సంగారెడ్డిజిల్లా కోర్టులో హాజరుపరచగా జిల్లా జడ్జి ఒక్కరికి రెండు రోజులు జైలు శిక్ష, మిగతా నలుగురికి రూ. 2000 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.